శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం, పిఠాపురం.

వారి ఆశీస్సులతో

# ఆహ్వానం

## మహాకవి డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యం - ఔపదేశికత్వం

## అంతర్జాతీయ అంతర్జాల సదస్సు

**24, 25, 26 నవంబరు 2020**



నిర్వహణ

తెలుగుశాఖ

## ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

రాజమహేంద్రవరం-533 296

## మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్

అయితంపూడి, వయా పెనుగొండ-534 320, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్

# డా॥ ఉమర్ ఆలీషా కవివర్యుల గురించి

తూర్పుగోదావరిజిల్లా పిఠాపురంలో శతాబ్దాలుగా ఆధ్యాత్మిక పీఠంగా విలసిల్లుతున్న శ్రీవిశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠానికి 6వ పీఠాధిపతియైన కవివర్యులు బ్రహ్మర్షి డా॥ ఉమర్ ఆలీషా. తెలుగులో పద్యాని రచనలు చేసిన విద్వత్కవి. తెలుగు, ఇంగ్లీషు, సంస్కృతం, పారశీకం, అరబ్బీ, ఉర్దూ భాషలలో నిష్ణాతులు. పౌరాణిక, చారిత్రక సాంఘిక ఇతివృత్తాలతో వీరి రచనలు నిండి ఉంటాయి. 14వ యేట నుండే ధారాళంగా కవిత్వం చెప్పేవారు. 20 సంవత్సరాలప్రాయంలోనే అవధానాలు చేశారు. ఆశుకవిగా సుప్రసిద్ధులయ్యారు. సమకాలిక పత్రికలలో వీరి వ్యాసాలు పుంఖానుపుంఖాలుగా ప్రచురించబడ్డాయి. సూఫీ సిద్ధాంత తత్త్వాన్ని ప్రజలకు బాగా పరిచయం చేశారు. వీరు 50కి పైగా రచనలు చేశారు. వీరి "ఉమర్‌ఖయ్యాం" తెలుగులో వచ్చిన ఉత్తమ అనువాద రచన. సమకాలిక, సాంఘిక, రాజకీయ విషయాలు ఈయన రచనలలో ప్రతిబింబిస్తాయి. బ్రహ్మవిద్యావిలాసాన్ని, సూఫీ వేదాంతదర్శనాన్ని సమన్వయిలలో పాఠకులకు అందించిన తత్త్వవేత్తగా వీరు ప్రఖ్యాతిగాంచారు. మణిమాల, దానవ వధ, విచిత్ర బిల్హణీయం, చంద్రగుప్త, శాహిదా స్వయంవరము, మహాభారత కౌరవ రంగము, అనసూయాదేవి, తారామతి, పద్మావతి, కాంత ఖండకావ్యములు, ఖర్జీదేవి, ప్రభాత కథావళి వంటి రచనలు చేశారు.

బ్రహ్మర్షి ఉమర్ ఆలీషా కవి 1885 ఫిబ్రవరి 28న తూర్పుగోదావరిజిల్లా పిఠాపురంలో జన్మించారు. వీరి తల్లి చాంద్‌బీబి, వీరి తండ్రి మొహియొద్దీన్ బాద్షా. వీరు సామాజిక చైతన్యం కోసం నిర్విరామంగా కృషిచేశారు. బాల్య వివాహాలు, కన్యాశుల్కం, వరకట్నం, అంటరానితనం, పేదరికాలపై అక్షరాన్ని ఆయుధంగా, కలాన్ని ఖడ్గంగా చేసుకొని అలుపెరుగని యుద్ధంచేశారు. స్త్రీవిద్యను ప్రోత్సహించారు. పిఠాపురం శ్రీవిశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠానికి 6వ పీఠాధిపతిగా శాంతిస్థాపనకు ఎంతగానో కృషిచేశారు. ఇంటర్ నేషనల్ అకాడమీ ఆఫ్ అమెరికావారు వీరికి 1939లో "డాక్టర్ ఆఫ్ లిటరేచర్" బిరుదు ప్రదానం చేసి ఉమర్ ఆలీషాగారి కృపకు పాత్రులయ్యారు. ఆధ్యాత్మిక రంగంలో వీరికి శిష్యసంపద అపారంగా ఉండేది. ఉమర్ ఆలీషాగారు "తనకు మంచి కవిమిత్రులని" దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు తరచుగా చెప్పేవారు. వీరు అనువదించిన "ఉమర్‌ఖయ్యాం" పద్యాలను కృష్ణశాస్త్రిగారు శ్రావ్యంగా ఆలపించేవారు. 1935లో అఖిలభారత శాసనసభ సభ్యులుగా (నేటి పార్లమెంటు సభ్యులు వంటిది) ఎన్నికయ్యారు. భారత శాసనసభలో 10 సంవత్సరాలపాటు ఆ మహనీయం ప్రజాప్రతినిధిగా బాధ్యతల్ని నిర్వహించారు. వెయ్యేళ్ళ తెలుగు సాహిత్య చరిత్రలో తనకొక సుస్థిరస్థానాన్ని సృష్టించుకున్న ఉమర్ ఆలీషాకవి ధ్రువతారగా వెలుగొందారు. ఆధ్యాత్మిక గురువుగా, కవిగా, రచయితగా, స్వాతంత్ర్య సమరయోధులుగా, సంఘసంస్కరణాభిలాషి అయిన బ్రహ్మర్షి డా॥ ఉమర్ ఆలీషాగారు 1945 జనవరి 23న సాయంకాలం 6గంటలప్రాంతంలో పశ్చిమగోదావరిజిల్లా నరసాపురంలో పరమపదాన్ని అలంకరించారు. ఉమర్ ఆలీషా కవిసూర్యుడు గోదావరికి తూర్పున ఉదయించి, పడమట అస్తమించారు. అయినా ఆయన తమ అక్షర కిరణావళితో మనలోని చైతన్యాన్ని జాగృతం చేస్తూనే ఉంటారు.


ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు
సదస్సు నిర్వాహకులు & వ్యవస్థాపక అధ్యక్షులు
మహర్షి సాహిత్యసేవ విజ్ఞాన పరిషత్
సెల్: 99087 94689, 63002 10328

డా॥ కె.వి.యస్.డి. వరప్రసాద్
సదస్సు సంచాలకులు & సహాయ ఆచార్యులు
తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
సెల్: 80740 38928, 94909 21345.

డా॥ దొంతరాజు లక్ష్మీ నరసమ్మ
సదస్సు సమన్వయకర్త & సహాయ ఆచార్యులు
తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
సెల్: 9493570591

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## రాజమహేంద్రవరం-533 296

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 2006వ సంవత్సరంలో స్థాపించగా గత 14 సంవత్సరాలుగా గోదావరి జిల్లాల్లో విద్యాభివృద్ధికి కృషిచేస్తోంది. ఉపకులపతివర్యులు ఆచార్య మొక్కా జగన్నాథరావుగారి నేతృత్వంలో ఈ కృషి మరింత పెరిగింది. ఇటీవలపరిస్థితులనేపథ్యంలో ఆన్‌లైన్ విద్యావిధానాన్ని అందుపుచ్చుకొని ఆయన మార్గదర్శకత్వంలో దూసుకెళ్తోంది. అందులో భాగంగానే అనేక కార్యక్రమాలు ఇటీవలకాలంలో విశ్వవిద్యాయంలో జరుగుతున్నాయి. ఈ కోవిడ్ కాలంలో FDP, Webinar లు 50కి పైగా నిర్వహించి అధ్యాపకులు, విద్యార్థులు తమ విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడానికి సహకరించింది. వైస్-ఛాన్సలర్ ఆచార్య మొక్కా జగన్నాథరావుగారు, ఆయనకు సహకరిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావుగారు విశ్వవిద్యాలయాన్ని, విశ్వవిద్యాలయ శాఖలను ప్రగతి పథంలో పయనింపచేస్తున్నారు.

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ 2011లో ప్రారంభమైంది. నాటి నుంచి విద్యార్థులకు ఉత్తమ విద్యనందించడానికి ప్రయత్నం చేస్తోంది. తద్వారా ఎంతో మంది విద్యార్థులు JRF, NET, SET, JL, DL లు సాధిస్తున్నారు. ప్రస్తుతం తెలుగుశాఖలో 17 మంది JRF తో విద్యార్థులు తమ పరిశోధనలు చేస్తున్నారు. ఎప్పుడూ విద్యార్థులఅభ్యున్నతికి పాటుపడే నలుగురు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో తెలుగుశాఖ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సదస్సులను నిర్వహించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ ఇటీవలమీ అందరి ఆదరాభిమానాలతో తెలుగు సాహిత్య చరిత్రలో తొలిసారిగా ఆన్‌లైన్‌లో తెలుగు అధ్యాపకులకు రెండు వారాలబోధన పద్ధతులు అభివృద్ధి కార్యక్రమం (FDP)ని విజయవంతంగా నిర్వహించింది. అలాగే ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రముఖ కవి, కథారచయితగా, పేరొందిన దేవరకొండ బాలగంగాధర తిలక్ శతజయంతిని పురస్కరించుకుని "ఆధునిక తెలుగు సాహిత్యం - తిలక్ వైశిష్ట్యం" అనే అంశంపై మూడు రోజులు (24, 25, 26 అక్టోబరు 2020) అంతర్జాతీయ అంతర్జాలసదస్సును నిర్వహించింది. ఇటీవలఆత్రేయ శతజయంతి సందర్భంగా 19-11-2020న తెలుగు సినిమా రంగంలో లబ్ధప్రతిష్టులు, సాహితీవేత్తలతో "సాహిత్యాచార్య ఆత్రేయ శతజయంతి మహాసభ"ను నిర్వహించింది. ప్రస్తుతం శ్రీవిశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం 6వ పీఠాధిపతి, ప్రముఖ సాహితీవేత్త అయిన బ్రహ్మర్షి ఉమర్ ఆలీషాగారి సాహిత్యంలోని లోతుపాతుల్ని ప్రపంచానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో "మహాకవి డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యం - ఔపదేశికత్వం" అనే అంశంపై అంతర్జాతీయ అంతర్జాలసదస్సును నిర్వహిస్తోంది.

# మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్

అయితంపూడి, వయా పెనుగొండ-534 320, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్

మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ పశ్చిమ గోదావరి జిల్లా తణుకు సమీపంలోని అయితంపూడి గ్రామంలో తెలుగు భాషా సాహిత్య సామాజిక వికాసం కోసం 1989 ఫిబ్రవరి 12వ తేది రథ సప్తమి పర్వదినాన ప్రారంభించబడింది. నాటి నుండి సామాజిక చైతన్య వికాస కార్యక్రమాలు, సాహితీ కళాసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తోంది. విశేషించి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి తెలుగు సాహితీ సదస్సుల్ని నిర్వహించింది. 1989 జూన్ 28, 29, 30 తేదీలలో "వేయి వసంతాలతెలుగు" శీర్షికతో మూడురోజులజాతీయ సదస్సును భాషా, సాహిత్య, జానపద విషయాలపై నిర్వహించింది. ఈ సదస్సులో ఔత్సాహికులైన పరిశోధకులు, అధ్యాపకులు మాత్రమే కాక, అగ్రశ్రేణి ఆచార్యవర్యులు పాల్గొన్నారు. ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం, డా॥ బూదరాజు రాధాకృష్ణ, ఆచార్య తేళ్ళ సత్యవతి, ఆచార్య లకంసాని చక్రధరరావు, ఆచార్య వేదులసుబ్రహ్మణ్యశాస్త్రి, ఆచార్య టి.వి.యస్.ఆర్. క్షీరసాగర్, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, సహస్రశ్రీ టి. భాస్కరరావు, డా॥ కె. గోదావరి శర్మ, డా॥ రాళ్ళబండి కవితాప్రసాద్, డా॥ చెరువు సత్యనారాయణశాస్త్రి, శ్రీ రసరాజు, డా॥ కడిమిళ్ళ వరప్రసాద సహస్రావధాని, శ్రీ సాయిశ్రీ వంటి కవులు, రచయితలు, సాహితీవేత్తలు, శ్రీ యమ్. జగదీశ్వర్, శ్రీ మంగలహర్షవర్ధన్, శ్రీ జి. వెంగళరెడ్డి, శ్రీ యస్. ముక్తేశ్వరరావు వంటి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు. 1996లో తెలుగు విశ్వవిద్యాలయం సౌజన్యంతో "గ్రామదేవతలు" జాతీయ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాటి తెలుగు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య నాయని కృష్ణకుమారి, రిజిస్ట్రార్ డా॥ టి.వి. సుబ్బారావు, ఆచార్య ఆర్వీయస్ సుందరం, ఆచార్య జి. కృపాచారి, ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డి, ఆచార్య యార్లగడ్డ బాలగంగాధరరావు, ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావు వంటి సుప్రసిద్ధ ఆచార్య శిరోమణులు పాల్గొన్నారు. ఇటీవల అనగా 24, 25, 26 అక్టోబరు 2020లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంవారి సౌజన్యంతో "ఆధునిక తెలుగు సాహిత్యం - తిలక్ వైశిష్ట్యం" అనే అంశంపై అంతర్జాతీయ అంతర్జాలసదస్సును నిర్వహించాం. అంతేకాకుండా ఆత్రేయ శతజయంతి సందర్భంగా 19-11-2020న తెలుగు సినిమా రంగంలో లబ్ధప్రతిష్ఠులు, సాహితీవేత్తలతో "సాహిత్యాచార్య ఆత్రేయ శతజయంతి మహాసభ"ను నిర్వహించాం. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన సాహిత్య సదస్సుల్ని నిర్వహించిన మా పరిషత్ సాహితీ సదస్సులనిర్వహణా పరంపరలో భాగంగా ప్రస్తుతం "మహాకవి డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యం - ఔపదేశికత్వం" అనే అంశంపై అంతర్జాతీయ అంతర్జాలసదస్సును నిర్వహిస్తున్నాం.

# మహాకవి డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యం – ఔపదేశికత్వం

## అంతర్జాతీయ అంతర్జాల సదస్సు

## ప్రారంభ సమావేశం

**24-11-2020 ఉదయం గం॥ 10-00 లకు**

| | | |
|---|---|---|
| స్వాగతం | : | శ్రీమతి డా॥ దొంతరాజు లక్ష్మీ నరసమ్మ , సహాయ ఆచార్యులు<br>తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం |
| అధ్యక్షులు | : | ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు, వ్యవస్థాపక అధ్యక్షులు<br>మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్, అయితంపూడి. |
| ప్రారంభోపన్యాసం | : | ఆచార్య చందు సుబ్బారావు<br>ప్రముఖ సాహితీవేత్త, ఆంధ్రవిశ్వకళాపరిషత్ విశాఖపట్నం |
| ముఖ్య అతిథి | : | **ఆచార్య మొక్కా జగన్నాథరావు**<br>వైస్ ఛాన్సలర్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం,రాజమహేంద్రవరం |
| నవమ పీఠాధిపతుల అనుగ్రహ భాషణం | : | **శ్రీశ్రీశ్రీ డా॥ ఉమర్ ఆలీషా గురువర్యులు**<br>శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం, పిఠాపురం. |
| ప్రత్యేక ఆహ్వానితులు | : | ఆచార్య యస్.టేకి. ప్రిన్సిపాల్ ఆర్ట్స్ కళాశాల,ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం |
| కీలకోపన్యాసం | : | ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు<br>బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి |
| విశిష్ట అతిథి | : | శ్రీ తనికెళ్ళ భరణి<br>ప్రముఖ సాహితీవేత్త,నటులు |
| ప్రత్యేక అతిథి | : | శ్రీ భువన చంద్ర , ప్రముఖ సినీగేయ రచయిత |
| గౌరవ అతిథులు | : | ఆచార్య ఆవుల మంజులత , మాజీ వైస్ ఛాన్సలర్, తెలుగు విశ్వవిద్యాలయం<br>ఆచార్య పి.సుమతీ నరేంద్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయం<br>ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి, బెంగళూరు విశ్వవిద్యాలయం |
| ఆత్మీయ అతిథులు | : | శ్రీ రసరాజు, ప్రముఖ కవి, తణుకు<br>శ్రీ డి.వి.ఎస్. చంద్రజీ, కార్యదర్శి ,ఉమర్ ఆలీషా సాహితీసమితి, భీమవరం<br>షేక్ రియాజుద్దీన్ అహ్మద్, ఉమర్ ఆలీషా సాహితీసమితి, అనంతపురం |
| సదస్సు ఉద్దేశం & వందన సమర్పణ | : | డా॥ కె.వి.యన్.డి.వరప్రసాద్,<br>సదస్సు సంచాలకులు & సహాయ ఆచార్యులు<br>తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం |

# మహాకవి డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యం - ఔపదేశికత్వం

## అంతర్జాతీయ అంతర్జాల సదస్సు

# సమాపన సమావేశం

**26-11-2020 సాయంత్రం గం॥ 4-00 లకు**

స్వాగతం : డా॥ తరపట్ల సత్యనారాయణ, సహాయ ఆచార్యులు
కోర్సు కో-ఆర్డినేటర్తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

అధ్యక్షులు : ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు, వ్యవస్థాపక అధ్యక్షులు
మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్, అయితంపూడి.

ముఖ్య అతిథి : **ఆచార్య బట్టు గంగారావు**
రిజిస్ట్రార్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
రాజమహేంద్రవరం

విశిష్ట అతిథి : శ్రీ భువన చంద్ర ,
ప్రముఖ సినీగేయ రచయిత

గౌరవ అతిథులు : ఆచార్య కె.యదగిరి , మాజీ డైరెక్టరు, తెలుగు అకాడమి.
ఆచార్య కోలావెన్ను మలయవాసిని, ఆంధ్ర విశ్వకళాపరిషత్

ఆత్మీయ అతిథులు : డా॥ కలిదిండి రామచంద్రరాజు, యమ్.డి., పెనుగొండ
ఆచార్య మసన చెన్నప్ప, ఉస్మానియా విశ్వవిద్యాలయం
ఆచార్య డి. విజయలక్ష్మి, హైదరాబాదు విశ్వవిద్యాలయం
ఆచార్య యమ్. రామనాదం నాయుడు,కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం

సదస్సు నివేదిక : డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్
సదస్సు సంచాలకులు & సహాయ ఆచార్యులు
తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

వందన సమర్పణ : డా॥ తలారి వాసు, సహాయ ఆచార్యులు
తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

# ADIKAVI NANNAYA UNIVERSITY

University College of Arts & Commerce

Department of Telugu

Brief Report

on

**“Mahakavi Doctor Umar Alisha Sahityam - Oupadesikatvam”**

(Three Day International Webinar

held on 24th to 26 November, 2020)

# “మహాకవి డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యం - ఔపదేశికత్వం”

## అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నివేదిక

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ రాజమహేంద్రవరం మరియు మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ అయితంపూడి వారు సంయుక్తంగా 2020 నవంబరు 24, 25 & 26 తేదీలలో అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు ప్రారంభ సమావేశానికి మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావుగారు ఆధ్యక్షం వహించారు. శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ డా॥ ఉమర్ ఆలీషా గురువర్యులు అనుగ్రహ భాషణం చేయగా, ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉప కులపతివర్యులు ఆచార్య మొక్కా జగన్నాధరావుగారు హాజరయ్యారు. ఈ సదస్సుకు ఉన్ముఖోపన్యాసం బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆచార్యులు బూదాటి వేంకటేశ్వర్లు చేశారు. విశిష్ట అతిథిగా ప్రముఖ సాహితీవేత్త, నటులు శ్రీ తనికెళ్ళ భరణి, గౌరవ అతిథులుగా ఆచార్య ఆవుల మంజులత, (మాజీ వైస్ ఛాన్సలర్, తెలుగు విశ్వవిద్యాలయం), ఆచార్య పి. సుమతీ నరేంద్ర, (ఉస్మానియా విశ్వవిద్యాలయం), ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి, (బెంగళూరు విశ్వవిద్యాలయం), ప్రత్యేక ఆతిథిగా ప్రముఖ సినీగేయ రచయిత శ్రీభువన చంద్ర, ఆత్మీయ ఆతిథులుగా ప్రముఖ కవి శ్రీ రసరాజు (తణుకు), శ్రీ డి.వి.యస్. చంద్రజీ, (కార్యదర్శి, ఉమర్ ఆలీషా సాహితీ సమితి, భీమవరం), శ్రీ షేక్ రియాజుద్దీన్ అహ్మద్ (ఉమర్ ఆలీషా సాహితీ సమితి, అనంతపురం) హాజరయ్యారు. ఈ సదస్సుకు సంచాలకులుగా వ్యహరించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ సహాయ ఆచార్యులు డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్ సదస్సు ఉద్దేశ్యాన్ని వివరించి వందన సమర్పణ చేయడంతో ప్రారంభ సమావేశం ముగిసింది.

మహాకవి డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యంపై శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం ఆరవ పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా సాహిత్యంపై మూడు రోజులపాటు నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల సదస్సులో శ్రీ ఎస్.ఎల్.కె. ప్రసాదరావు, హైదరాబాదు – డా॥ ఉమర్ఆలీషాగారి సాహిత్యం–సామాజిక చైతన్యము, డా॥ అయ్యల సోమయాజుల గోపాలరావు, విజయనగరం – ఖండకావ్యములు–శ్రీఉమర్ఆలీషాగారి సాహితీ పరిశీలన, డా॥ పి.శాంతమ్మ, విజయనగరం – శ్రీఉమర్ఆలీషాగారి శాంత నవల–ఓ సాహితీ పరిశీలన, డా॥ పి.వి.ఎల్. సుబ్బారావు, విజయనగరం – ఉమర్ ఖయ్యాం, శ్రీ ఉమర్ ఆలీషాగారి సాహిత్యంలోని ఆధ్యాత్మికత, డా॥ పసుపులేటి సునీతదేవి, విశాఖపట్నం – సూఫీ వేదాంత దర్శనము–ప్రబోధము, డా॥ఆర్.రామ సత్యనారాయణ, అనకాపల్లి – నాటకరచనలో శ్రీఉమర్ఆలీషాగారి వైశిష్ట్యం, శ్రీ గోపిశెట్టి రామప్రసాదరావు, రావులపాలెం – రుబాయత్–ఉమర్ఖయ్యాం, శ్రీ పేరూరి సూరిబాబు, కాకినాడ – మానవజీవితానికి సార్థకత–

సూఫీ వేదాంతదర్శము, శ్రీ ఉమానాథ్ శర్మ, విజయవాడ – ఉమర్‌ఆలీషా సాహిత్యం సామాజిక సందేశం, శ్రీ సత్యవోలు ఉమేష్, హైదరాబాద్ – సూఫీ వేదాంతదర్శము వంటి ఉద్ధండులు ఈ మూడు రోజుల అంతర్జాల అంతర్జాతీయ సమావేశంలో పాల్గొని తమ ఉపన్యాస పరంపరతో ఈ సదస్సును విజయవంతం చేశారు. ఈ విధంగా ఉద్ధండులైన పండితుల ప్రసంగాలతోను, దిగ్గంతులైన పరిశోధకుల పత్రసమర్పణతోను మూడు రోజుల అంతర్జాల అంతర్జాతీయ సదస్సులో 75 పరిశోధన పత్రాలు సమర్పించబడ్డాయి.

మూడు రోజులపాటు ఉదయం 10–00 గంటల నుంచి రాత్రి 8–00 గంటల వరకు నిర్విరామంగా నిర్విఘ్నంగా జరిగిన ఈ సదస్సులో తెలుగు సాహిత్యంలో ఉమర్ ఆలీషాగారి వైశిష్ట్యాన్ని మదింపు చేయటం జరిగింది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఉమర్ ఆలీషా స్థానాన్ని అంచనా వేసి సమకాలీన, తదనంతర కవులపై ఆయన ప్రభావాన్ని అంచనా వేయడం జరిగింది.

"మహాకవి డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యం – ఔపదేశికత్వం" అంతర్జాతీయ అంతర్జాల సదస్సు 26–10–2020 తేదీ సాయంత్రం జరిగిన సమాపన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, గౌరవ అతిథులుగా ఆచార్య కె. యాదగిరి (మాజీ డైరెక్టర్, తెలుగు అకాడమి), ఆచార్య కోలవెన్ను మలయవాసిని, (ఆంధ్ర విశ్వకళాపరిషత్) వంటి ఉద్ధండులు, ప్రత్యేక అతిథిగా ప్రముఖ సినీగేయ రచయిత శ్రీ భువన చంద్ర, ఆత్మీయ అతిథులుగా డా॥ కలిదిండి రామచంద్రరాజు (యం.డి., పెనుగొండ), ఆచార్య మసన చెన్నప్ప, (ఉస్మానియా విశ్వవిద్యాలయం), ఆచార్య డి. విజయలక్ష్మి, (హైదరాబాదు విశ్వవిద్యాలయం), ఆచార్య యమ్. రామనాధం నాయుడు (కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం), తదితరులు హాజరయ్యారు. ఈ సమాపన సమావేశానికి మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు ఆధ్యక్షం వహించగా సదస్సు సంచాలకులుగా వ్యహరించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ సహాయ ఆచార్యులు డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్ సదస్సు నివేదికను సమర్పించి వందన సమర్పణ చేయడంతో సమాపన సమావేశం ముగిసింది.

# సర్వతోముఖ ప్రతిభాశాలి ఉమర్ అలీషా

దివాన్‌చెరువు, నవంబరు 24. విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం ఆరవ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా సర్వతోముఖ ప్రతిభాశాలి అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. 'మహాకవి డాక్టర్ ఉమర్ అలీషా సాహిత్యం-ఔపదేశికత్వం' అంశంపై మూడు రోజులు జరిగే అంతర్జాతీయ అంతర్జాల సదస్సు ను మంగళవారం ఆయన ప్రారంభించారు. తన రచనల ద్వారా ఉమర్ అలీషా సమాజాన్ని చైతన్యపరిచారన్నారు. సదస్సు సంచాలకుడిగా కేఎస్వీడీ వరప్రసాద్, నిర్వాహకుడిగా ఆచార్య రంకిరెడ్డి మోహనరావు వ్యవహరించారు. తొమ్మిదో పీఠాధిపతి డాక్టర్ ఉమర్‌అలీషా, ఆచార్య చందు సుబ్బారావు. ఆచార్య ఎస్.టేకి. ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు, సినీనటులు తనికెళ్ల భరణి, ఆచార్య ఆవుల మంజులత, ఆచార్య సుమతీ సురేంద్ర, కొలకలూరి ఆశాజ్యోతి, రసరాజు, తెలుగు విభాగ అధ్యాపకులు తలారి వాసు, తరపట్ల సత్యనారాయణ, లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 25 November 2020
https://epaper.andhrajyothy.com/c/56585919

# 24 నుంచి ఉమర్ ఆలీషాపై వెబినార్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఈ నెల 24 నుండి 26 వరకు మహాకవి డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యంపై అంతర్జాతీయ అంతర్జాల సదస్సును నిర్వహిస్తున్నామని ఆదికవి నన్నయ యూనివర్శిటీ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో శనివారం దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం, పిఠాపురం సహకారంతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ మహర్షి సాహిత్యవతేయ విజ్ఞాన పరిషత్, అయితంపూడి సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సును నిర్వహిస్తున్నారని తెలిపారు. సదస్సు సంచాలకులుగా డాక్టర్ కెవిఎన్‌డి.వర ప్రసాద్, నిర్వాహకులుగా ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు వ్యవహరిస్తున్నారని చెప్పారు.

ప్రజాశక్తి
Sun, 22 November 2020
epaper.prajasakti.com/c/56520748

ఈనాడు
epaper.eenadu.net

# నన్నయలో 24 నుంచి వెబినార్

**నన్నయ విశ్వవిద్యాలయం (రాజానగరం):** నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు 'డా. ఉమర్ ఆలీషా సాహిత్యం-ఔపదేశికత్వం'పై అంతర్జాల సదస్సును నిర్వహించనున్నామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు తెలిపారు. వర్సిటీలో శనివారం దీనికి సంబంధించిన గోడ పత్రికను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం పిఠాపురం సహకారంతో నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ, మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్, అయితంపూడి సంయుక్త ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించనున్నామన్నారు.

● ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నామని వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు శనివారం తెలిపారు. కేస్ డిస్కషన్ మెథడాలజీ అనే అంశంపై జరిగే ఈ కార్యక్రమానికి కన్వీనర్లుగా ఆచార్య చేతన్, నన్నయ వర్సిటీ మేనేజ్‌మెంట్ నుంచి ఆచార్య ఎస్.టీకే వ్యవహరిస్తారని చెప్పారు.

Date : 22/11/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

ఈనాడు
epaper.eenadu.net

## ప్రతిభాశాలి ఉమర్‌అలీషా: వీసీ

**నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం):** శతాబ్దాలుగా పిఠాపురం నుంచి దేదీప్యమానంగా పరిఢవిల్లుతున్న శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠాధిపతి డా. ఉమర్ అలీషా సర్వతోముఖ ప్రతిభాశాలి అని నన్నయ వర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మహాకవి డా. ఉమర్ అలీషా సాహిత్యం - ఔపదేశికత్వం అనే అంశంపై మూడు రోజుల సదస్సును మంగళవారం ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో తొమ్మిదో పీఠాధిపతి డా. ఉమర్ అలీషా, ఆచార్యులు చందు సుబ్బారావు, ఎస్.టేకి, బూదాటి వెంకటేశ్వర్లు, తనికెళ్ల భరణి, అవుల మంజులత, సుమతి నరేంద్ర, కె.ఆశాజ్యోతి, రసరాజు, డా.తలారి వాసు, డా.టి.సత్యనారాయణ, డా.లక్ష్మీనరసింహ పాల్గొన్నారు.

## 28న మేధోసంపత్తి హక్కులపై వెబినార్

నన్నయ విశ్వవిద్యాలయంలో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 28న అకడమిక్స్ అండ్ రీసెర్చ్‌లో మేధోసంపత్తి హక్కులు అనే అంశంపై వెబినార్ నిర్వహించనున్నామని వీసీ ఆచార్య జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో దీనికి సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం ఆవిష్కరించారు.

Date : 25/11/2020 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 07

# రేపటి నుంచి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

## 'నన్నయ' వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, నవంబరు 21: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో కామర్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో కేస్ డిస్కషన్ మెథడాలజీ అనే అంశంపై ఈ నెల23 నుంచి ఐదురోజులపాటు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని వీసీ మొక్కా జగన్నాథరావు శనివారం తెలిపారు. ఉన్నత విద్యాశాఖ, భారత ప్రభుత్వ విద్యాశాఖ, మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 27వ తేదీ వరకూ ఈ ఎఫ్‌డీపీ జరుగుతుందని చెప్పారు. అధ్యాపకులు అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని వీసీ కోరారు.

## 24 నుంచి ఉమ్మర్ అలీషా సాహిత్యంపై వెబినార్



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

మహాకవి డాక్టర్ ఉమ్మర్ అలీషా సాహిత్యం -ఔపదేశికత్వంపై ఈనెల 24 నుంచి మూడురోజులపాటు అంతర్జాతీయ వెబినార్ నిర్వహించనున్నట్టు వీసీ జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విశ్వవిద్యాలయం లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఠాపురంలోని విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం సహకారంతో నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ, మహర్షి సాతయవతేయ విజ్ఞాన పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో 27వ తేదీ వరకూ ఈ సదస్సు నిర్వహిస్తామన్నారు. సాహిత్య, తెలుగు భాషాభిమానులు ఈ వెబినార్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, సదస్సు సంచాలకుడు కె.వి.ఎన్.డి.వరప్రసాద్, నిర్వాహకుడు ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు, తెలుగు విభాగ అధ్యాపకులు తలారివాసు, తరపట్ల సత్యనారాయణ, డి.లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 22 November 2020
https://epaper.andhrajyothy.com/c.

# రేపటి నుంచి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఈ నెల 23 నుంచి 27 వరకూ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం జరగనుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# 'ఉమర్ ఆలీషా సాహిత్యం'పై 24 నుంచి వెబినార్

రాజానగరం: 'నన్నయ' విశ్వవిద్యాలయంలో ఈ నెల 24 నుంచి 26 వరకూ 'డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యం – ఔపదేశికత్వం'పై జాతీయ వెబినార్ నిర్వహించనున్నారు. పిఠాపురంలోని శ్రీవిశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం సహకారంతో వర్సిటీ తెలుగు విభాగం, అయింతపూడిలోని మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. సంబంధిత బ్రోచర్‌ను వర్సిటీ ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు శనివారం ఆవిష్కరించారు. బహుభాషా కోవిదుడైన డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యానికి చేసిన కృషిని వెల్లడించేందుకు ఈ వెబినార్ చక్కటి వేదిక కానున్నదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.గంగారావు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నన్నయ వీసీ ఆచార్య జగన్నాథరావు

సాక్షి తూర్పుగోదావరి Sun, 22 November 2020
https://epaper.sakshi.com/c/56520656

# సర్వతోముఖ ప్రతిభాశాలి ఉమర్ ఆలీషా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

శతాబ్దాలుగా పిఠాపురం నుంచి దేదీవ్యమానంగా పరిఢవిల్లుతున్న శ్రీవిశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠానికి ఆరో పీఠాధిపతిగా ఉన్న డాక్టర్ ఉమర్ ఆలీషా సర్వతోముఖ ప్రతిభాశాలి అని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో 'మహాకవి డాక్టర్ ఉమర్ ఆలీషా సాహిత్యం ఔపదేశికత్వం' అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ అంతర్జాల సదస్సును మంగళవారం ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈసదస్సు సంచాలకులుగా డాక్టర్ కెవిఎస్‌డి.వరప్రసాద్, నిర్వాహకులుగా ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై మాట్లాడారు. దేశభక్తి గల స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, సామాజిక అభ్యుదయం కోసం నిరంతరం కృషి చేసిన అభ్యుదయవాది అని అన్నారు. మూఢాచారాలను తీవ్రంగా ఖండించడం ఆయన సాహిత్యంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తొమ్మిదో పీఠాధిపతి ఉమర్ ఆలీషా, చందు సుబ్బారావు, ఎస్.టేకి, బూదాటి వెంకటేశ్వర్లు, సినీనటులు తనికెళ్ల భరణి, ఆచార్య ఆవుల మంజులత, ఆచార్య సుమతీ నరేంద్ర, కొలకలూరి ఆశాజ్యోతి, రసరాజు, విభాగాధ్యాపకులు డాక్టర్ తలారి వాసు, డాక్టర్ టి.సత్యనారాయణ, డాక్టర్ లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.